క్లుప్తంగా

27న విద్యార్థి మహాగర్జన

సూర్యాపేటటౌన్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల బాధలు పాలకులకు పట్టట్లేదన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక వేలాదిమంది విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాణోత్ వినోద్ కుమార్, అక్కినేపల్లి వినయ్, శ్రవణ్, మనోజ్, దినేష్, వీరబాబు, గాయత్రి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

పెన్‌పహాడ్ : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని హెల్త్ సూపర్‌వైజర్ సైదులు అన్నారు. గురువారం లింగాల గ్రామంలోని సబ్‌సెంటర్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం నసీమా, ఆశా వర్కర్లు సుజాత, కనకమ్మ పాల్గొన్నారు.

డిజిటల్ సభ్యత్వ నమోదులో ముందంజ



సభ్యత్వాలు నమోదు చేయిస్తున్న అనురాధ

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ మహిళా డిజిటల్ సభ్యత్వ నమోదులో సూర్యాపేట జిల్లా ముందు వరుసలో ఉందని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు అన్నారు. గురువారం కొత్తగూడెంలో డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని, ప్రతి కార్యకర్త సభ్యత్వం స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాండవుల పద్మ, సుగుణమ్మ, పూలమ్మ, గీత, లక్ష్మమ్మ, మల్లమ్మ, శోభ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ముందుండాలి

ఆత్మకూర్(ఎస్) : కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో మహిళలు మండలాన్ని ముందుంచాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు. గురువారం ఆత్మకూరులో కాంగ్రెస్ మహిళా సభ్యత్వ నమోదును ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తంగెళ్ల లక్ష్మి, సుక్కమ్మ, అనసూర్య, పద్మ, మంగతాయమ్మ, రమణ పాల్గొన్నారు.

వాహనాల పరిశీలన

మద్దిరాల : ఇరువర్గాల ఘర్షణలో ఈ నెల 23న మండల కేంద్రానికి చెందిన నవ్వుల మల్లారెడ్డి ఇల్లు ధ్వంసం కాగా.. వల్లపు రమేష్ జేసీబీ తోపాటు అతడి బొలెరో వాహనం దగ్ధమైంది. దీంతో ధ్వంసమైన వాహనాలను గురువారం సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ఎం.వీరన్నలు పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఈఈలుగా ఎంపిక



నామాల భవాని



రచ్చ సందీప్

సూర్యాపేట : పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన నోబుల్ స్కూల్ పూర్వ విద్యార్థులు నామాల భవాని, రచ్చ సందీప్‌లు ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫలితాల్లో ఎంపికై గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. నోబుల్ స్కూల్ కరస్పాండెంట్ నామాల గురుమూర్తి పద్మావతి దంపతుల కుమార్తె భవాని అగ్రికల్చర్ ఇంజినీరింగ్ పూర్తి చేసి వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈఓ)గా ఉద్యోగం నిర్వహిస్తోంది. ఇటీవల నిర్వహించిన ఏఈఈ పరీక్ష రాసి ఉద్యోగం సంపాదించడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవానికి సూర్యాపేటలో పోస్టింగ్ లభించింది.

వీరనారి చాకలి ఐలమ్మకు నివాళి



సూర్యాపేట టౌన్ : చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పలు సంఘాల నాయకులు



తుంగతుర్తి : వెంపటిలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్, సిబ్బంది



చివ్వెంల : మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది



తుంగతుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..

సూర్యాపేటటౌన్ : మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయమని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సట్టు నాగయ్య అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతిని జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్‌లోగల పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు నిమ్మల శ్రీనివాస్, బూతరాజు ఉపేందర్, సట్టు రమణ, కోడూరి నిర్మల, భూతరాజు శైలజ, తప్పెట్ల శ్రీరాములు, తల్లమల్ల హసేన్, చల్లమల్ల నరసింహ, రాచూరి ప్రతాప్, బత్తుల వెంకన్న, కొత్తపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మామిడి బుచ్చిబాబు, సిబ్బంది పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

చివ్వెంల : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఎంపీఓ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాలలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాసాని లక్ష్మయ్య, నెల్లుట్ల సతీష్, శిగ రంజిత్, బన్వరి ఉపేందర్, వల్లెపు సైదులు, వల్లెపు చందు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : వర్ధమానుకోట పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి హెచ్‌ఎం ఆనంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వర్దెల్లి మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

తుంగతుర్తి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం వెంపటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, రాంబాబు, అంజయ్య, మల్లేష్‌నేత, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో..

ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పూసపల్లి యాదగిరి, శ్రీనివాస్, రాము, అంజయ్య, నర్సయ్య, నవీన్, వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో గురువారం ఐలమ్మ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, తునికి సాయిలు, శ్రీనివాస్, వెంకన్న, ఈరోజీ, లతీఫ్, నరేష్, కిరణ్, వెంకన్న, సుధాకర్ పాల్గొన్నారు.

తుంగతుర్తిలోని జూనియర్ కళాశాలలో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ రాజమోహన్‌రావు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు పజ్జూరి పుల్లయ్య, పాకాల గణేష్, అధ్యాపకులు మధుకర్, భగత్‌సింగ్, నాగయ్య, రాంబాబు, ప్రవీణ్, ప్రదీప్, నాగేశ్వర్‌రావు, అనిత, దయాకర్, సంతోష్, సోనిప్రియ ఉన్నారు.



తుంగతుర్తిలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



నాగారం : పాటిమీదిగూడెంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



తుంగతుర్తిలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



అర్వపల్లి : కొమ్మాలలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

రేపు అక్షర పురస్కారాల ప్రదానం

సూర్యాపేటటౌన్ : అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో శనివారం అక్షర ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రంగంలో ప్రతిభావంతులను గుర్తించి ఈ పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. సమాజాభివృద్ధి, సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న వారిని ప్రోత్సహించడమే ఈ పురస్కారాల లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవ దిశలో అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పు నాగయ్య, ఉపేంద్రాచారి, ఉపేందర్, తిరుమలరెడ్డి, కాళిదాసు, యూసుఫ్, నజీర్‌బాషా, అప్పారావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక

నూతనకల్ : మండల కేంద్రానికి చెందిన సీఆర్పీ బొడ్డుపల్లి జానకిరాములు 2024 సంవత్సరానికి గాను రాష్ట్ర స్థాయి అక్షర ప్రతిభా పురస్కారానికి ఎంపికైనట్లు ఆ సంస్థ చైర్‌పర్సన్ యాస రాంకుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వివిధ స్థాయిల్లో పనిచేసిన వ్యక్తుల సామర్థ్యాలను పరిశీలించి అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

సొంత భవనం నిర్మిస్తాం

- ఎమ్మెల్యే మందుల సామేల్



బాలెంలలోని జాజిరెడ్డిగూడెం ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : సూర్యాపేట మండలం బాలెంలలోని ఓ ప్రైవేట్ కళాశాలలో తాత్కాలికంగా కొనసాగుతున్న జాజిరెడ్డిగూడెం మండల ఎస్సీ గురుకుల బాలికల వసతి గృహానికి జాజిరెడ్డిగూడెం మండలంలో సొంత భవన నిర్మాణానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. బాలెంలలోని జాజిరెడ్డిగూడెం గురుకుల పాఠశాల అద్దె భవనాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. విద్యాలయంలో వంటలను, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బైరబోయిన మహరాజు, తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరస్వామి, దాసరి శ్రీను, బొడ్డు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తాం



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

సూర్యాపేట : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలుకు కృషి చేస్తామని, వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 12వ వార్డు పిల్లలమర్రి నుంచి మాజీ ఉప సర్పంచ్ చెరుకుపల్లి వెంకట్ లాల్ ఆధ్వర్యంలో చింతా వెంకన్న, దూరేపల్లి దేవయ్య, చింతకింది వెంకన్న, లంజపల్లి మల్లయ్యతోపాటు సుమారు 100 మంది వైట్ హౌస్‌లో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి సమక్షంలో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆర్డీఆర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అవకతవకలపై ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజాదర్బార్‌లో వేలాది ఫిర్యాదులు వస్తున్నాయని, అధికారులతో మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, చింత వెంకన్న, సంద సైదులు, కోట్ల సైదులు, కోట్ల నవీన్, మల్లిఖార్జున్, నరేందర్, సాదిక్, చేరుకుపల్లి బుచ్చిరాములు, చెరుకుపల్లి దేవయ్య, కృష్ణయ్య పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సద్దుల చెరువు సమీపంలో ఇళ్ల సర్వే అడ్డగింత



సద్దుల చెరువు సమీపంలో ఇళ్ల సర్వే చేస్తున్న అధికారులను అడ్డుకుంటున్న కాలనీవాసులు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు సమీపంలో ఉన్న ఇళ్లను గురువారం అధికారులు సర్వే చేస్తుండగా కాలనీవాసులు అడ్డుకున్నారు. హైదరాబాద్‌లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలను కూల్చేస్తుండగా.. సూర్యాపేటలోని నెహ్రూనగర్‌లో సద్దుల చెరువు వద్ద అధికారులు సర్వే చేపడుతుండడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. గురువారం సర్వేకు వచ్చిన అధికారులను కాలనీవాసులు గుంపులు వచ్చి అడ్డగించి ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఇళ్లను తొలగిస్తే ఎలా బతకాలని ప్రశ్నించారు. దీంతో అధికారులు చేసేదేమీ లేక వెళ్లిపోయారు.

30న పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాల సభ

నాగారం : తిరుమలగిరిలో ఈ నెల 30న జరిగే ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) అర్ధ శతాబ్ది ఉత్సవాల సభ కరపత్రాలను గురువారం పసునూర్ మోడల్‌స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల సుధాకర్ మాట్లాడారు. పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం గత 50 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ మండల అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ యాకన్న, కడెం, లక్ష్మణ్, గుగులోత్ సుధాకర్, బండగొర్ల గణేష్, బానోత్ పూణేష్, సభ్యులు మహేష్, నితిన్, మనోజ్, నరేష్, నవీన్, ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ చరిత్రే పోరాటాలమయం



సూర్యాపేటలో ప్రదర్శన నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

భానుపురి : భారత విద్యార్థి ఉద్యమాలకు పీడీఎస్‌యూ దిక్సూచిలా నిలిచిందని, పీడీఎస్‌యూ చరిత్ర అంతా పోరాటాలమయం అని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్ అన్నారు. పీడీఎస్‌యూ స్వర్ణోత్సవాల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలో భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి లింగయ్య, విజయ్, వినయ్, రాజు, మహిత, లత, రేణుక, మోహన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సభ్యత్వ నమోదు



తిరుమలగిరి : సభ్యత్వం ఇస్తున్న డీటీఎఫ్ సభ్యులు



ఆత్మకూర్ (ఎస్) : టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

తిరుమలగిరి : ఉపాధ్యాయుల సమస్యల సాధనలో డీటీఎఫ్ ముందుండి పోరాడుతుందని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డి.రామారావు అన్నారు. తిరుమలగిరి, తొండ, గుండెపురి, తాటిపాముల, జలాల్‌పురం పాఠశాలల్లో గురువారం డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ.రావు, మండల నాయకులు ప్రభాకర్, క్రాంతి, వెంకన్న, వెంకటేశ్వర్లు, గుడిపాటి నరేష్, అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

ఆత్మకూర్ (ఎస్) : ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పేరం ముత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మక్త కొత్తగూడెం, మిడ్తనపల్లి, ఏపూరు, రామోజీ తండా, దుబ్బగూడెం, కాశీ గూడెం, తుమ్మల పెన్‌పహాడ్, కోటపహాడ్, శెట్టిగూడెం, దాచారం పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి మల్లారెడ్డి, మంచాల శ్యాం కుమార్, జిల్లా జానయ్య, తూము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : అశాస్త్రీయమైన ఉపాధ్యాయుల రేషనలైజేషన్ జీఓ నెంబర్ 25ను ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాని కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పాఠశాలల్లో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ షేక్ మహ్మద్‌సుభాని, జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల వీరన్న, కృష్ణవేణి, బండారు శ్రీనివాస్, ధీకొండ మహేష్, నారాయణదాసు శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీనివాస్, సురేష్‌కుమార్, నాగన్న, మల్లయ్య, రవి పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలి

మద్దిరాల : పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాని కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలతోపాటు గోరెంట్ల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కౌన్సిలర్ ఎస్‌కేఎం.సుభాని, జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, పుప్పాల వీరన్న, గంగాధర సురేష్ కుమార్, పోలిశెట్టి శ్రీనివాస్, మూరగుండ్ల నాగన్న, మల్లిఖార్జున్, పొన్నాల వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్ : సోమ్లాతండాలో..



మద్దిరాల ప్రభుత్వ పాఠశాలలో..

ఇంట్లో చోరీకి యత్నం

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన పల్లా వెంకట్‌రెడ్డి ఇంట్లో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇద్దరు చోరీకి యత్నించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్లా వెంకట్‌రెడ్డి బుధవారం రాత్రి తన ఇంట్లో భార్య, కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ముసుగు వేసుకుని వచ్చారు. వెంకట్‌రెడ్డి భార్య కలమ్మ వద్దకు వచ్చి వెంకట్‌రెడ్డితో మాట్లాడాలని చెప్పడంతో ఆమె వెంకట్‌రెడ్డిని నిద్ర లేపింది. ఆ ఇద్దరు వ్యక్తులు వెంకట్‌రెడ్డిని ఇంటి పక్కకు తీసుకెళ్లి మాట్లాడుతుండగా.. వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు గట్టిగా కేకలు వేశారు. దీంతో చుట్టుపక్కల వారు లేచి రావడంతో సదరు వ్యక్తులు పారిపోయారు. సూర్యాపేట సీఐ సురేందర్‌రెడ్డి గురువారం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. వెంకట్‌రెడ్డి భార్య కలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై. సైదులు తెలిపారు.

ఇద్దరు వ్యక్తుల రిమాండ్

మద్దిరాల : ఇల్లు ధ్వంసం చేసిన ఇద్దరు వ్యక్తులను గురువారం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సీఐ శ్రీనివాస్, ఎస్ఐ వీరన్న తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిరాల మండల కేంద్రానికి చెందిన నవ్వులా మల్లారెడ్డి, వల్లపు ఐలయ్య మధ్య భూతగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో నవ్వులా మల్లారెడ్డి ఇల్లును సోమవారం రాత్రి కొందరు వ్యక్తులు ధ్వంసం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇల్లు ధ్వంసం చేసిన వారిలో ఇద్దరిని పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.

సొసైటీలోనే రుణమాఫీ అధికం

తుంగతుర్తి : సొసైటీలో అప్పు తీసుకున్న రైతులందరికీ మండలంలోని అన్ని బ్యాంకుల కంటే అత్యధికంగా రుణమాఫీ జరిగిందని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 8 లక్షల రుణమాఫీ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షంరెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, పెండెం యాదగిరి, చాంప్లా నాయక్, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

మద్దిరాల : యూటీఎఫ్ మండల కమిటీని గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.సోంబాబు, ఎన్నికల అధికారి జి.వెంకటయ్యల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా పల్లేటి అభినవ్, మండల ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి రమేష్, ఉపాధ్యక్షులుగా వరికుప్పల గంగరాజు, మందడి శోభారాణి, కోశాధికారిగా దార భిక్షంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీపీటీయూ కమిటీ..

ఆత్మకూర్ (ఎస్) : టీపీటీయూ మండల కమిటీని గురువారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై.సుభాష్ చంద్రబోస్, ప్రధాన కార్యదర్శిగా బామరు సర్దార్ సింగ్, మహిళా కార్యదర్శిగా మాధవి, కార్యవర్గ సభ్యుడిగా నిమ్మల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి నాగయ్య ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, కేశయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

ఆత్మకూర్(ఎస్) : విద్యార్థులు, యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలకు గురి కావద్దని ఎస్ఐ సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాజాతా ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పసునూరి వెంకన్న, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోం గార్డ్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఆత్మకూర్(ఎస్) : సెప్టెంబర్ 28న నిర్వహించే సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకుడు దేగల వెంకటక్రిష్ణ అన్నారు. ఈ నెల 28న చేపట్టే కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాల కరపత్రాలను గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పగిడి ఎల్లయ్య, చల్ల రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి లింగయ్య, ములకలపల్లి నాగయ్య, ములకలపల్లి గురువయ్య, వెంకన్న, శ్రీశైలం పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'స్వచ్ఛతా హీ సేవా'

అర్వపల్లి : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా కొమ్మాల గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ, పల్లె దవాఖానా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణమూర్తి, పల్లె దవా ఖానా ఎంఎల్‌హెచ్‌పీ వశ్రిత, హెల్త్ అసిస్టెంట్ అనంతుల సరస్వతి, ఈసీ నగేష్, టెక్నికల్ అసిస్టెంట్ యాదమ్మ, ఎఫ్ఏ శైలజ, ఆశా కార్యకర్తలు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చివ్వెంల : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ సీహెచ్. సంతోష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ దయాక్, ఈసీ జ్యోతి, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నాగారం ఎంఈఓగా వాసం ప్రభాకర్

నాగారం : నాగారం మండల నూతన ఎంఈఓగా వాసం ప్రభాకర్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం నాగారం మండల నోడల్ అధికారిగా, ఈటూరు జిల్లా జెడ్పీహెచ్‌ఎస్ గెజిటెడ్ హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్నారు.

చివ్వెంల ఎంఈఓకు సన్మానం

చివ్వెంల : మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన జి.కళారాణిని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బషీర్, పాదిల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, గిరి ప్రసాద్, దేగల క్రిష్ణ, విమల కుమారి, మోహన్ రెడ్డి, సైదా నాయక్, షేక్ మన్సూర్, వీర భార్గవ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన

అర్వపల్లి : నల్లగొండ జిల్లాలో ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగాల నుంచి తొలగించడం, సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి గురువారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తుమ్మల పవన్‌కుమార్, ఏపీఓ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

చివ్వెంల : నిజామాబాద్‌లో సెప్టెంబర్ 3 జరిగే రాష్ట్రస్థాయి యోగాసన పోటీలకు దురాజ్‌పల్లి గ్రామ శివారులోని శ్రీస్వామి నారాయణ్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్ తెలిపారు. ఈ నెల 22న నల్లగొండలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి యోగాసన పోటీల్లో అండర్-14 విభాగంలో హేమనాథ్ ద్వితీయ స్థానం, పి.కార్తిక్ మూడవ స్థానం, ధనుష్ నాలుగవ స్థానం, అండర్- 18 విభాగంలో వి.అక్షయ్ వర్ధన్ ప్రథమ స్థానం, పి.సాకేత్ ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. దీంతో నిర్వాహకులు వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.